

**Limca**
*Book of Records*

*National Record*

**Nikhil Parekh** is the first poet to be published in a Commonwealth newsletter. His poem on AIDS, *Aids doesn't Kill, Your Attitude Kills*, was published in the Commonwealth Newsletter Link In dated Nov 5, 2005, in time for World Aids Day on Dec 1, 2005.

Vijaya Ghose
Editor, Limca Book of Records

# చదువుల సరస్వతి

చదువుల సరస్వతి అని చాలా కొద్దిమందినే అంటుంటాం. చదువులో అసాధారణ ప్రతిభను చూపించే వారినే ఇలా పిలుస్తాం. మరి ఈ చిన్నారిని ఏమని పిలవాలి? అపర సరస్వతీ దేవి అనాలా? అతి చిన్న వయస్సులోనే పదవతరగతిలో ఉత్తీర్ణురాలై లిమ్కా రికార్డులలో నమోదైన ఈ చిన్నారి పేరు సుష్మా వర్మ. సుష్మా లక్నో నివాసి. సుష్మా కాన్పూర్ రోడ్డులో ఉన్న సెయింట్ మీరా జూనియర్ ఇంటర్ కాలేజీ నుంచి పదవతరగతిలో ఉత్తీర్ణురాలైనట్లు ఉత్తరప్రదేశ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు అధికారులు తెలిపారు. ఇంతకీ సుష్మా వయస్సు ఎంతనుకున్నారు? ఏడు సంవత్సరాల 3నెలల 28 రోజులు మాత్రమే. చాలా మంది పిల్లలు ఈ వయసులో తల్లి కొంగు పట్టుకొని విడువరు. స్కూలుకెళ్లనని మారం చేసే వయసిది. అలాంటి వయస్సులో సుష్మా తన దృష్టి అంతా చదువు మీదే కేంద్రీకరించింది. అతి చిన్న వయస్సులో పదవతరగతి ఉత్తీర్ణురాలైన చిన్నారిగా లిమ్కా రికార్డులో తన పేరు నమోదు చేసుకుంది. సుష్మా సాధించిన ఈ విజయాన్ని ఇటీవలే లిమ్కా రికార్డు అధికారులు గుర్తించారని ఆమె చదివిన కాలేజీ అధికారులు తెలిపారు. గతంలో బీహార్‌కు చెందిన తొమ్మిది సంవత్సరాల తులసి నెలకొల్పిన రికార్డును సుష్మ బద్దలు కొట్టింది. సుష్మా గత రెండు సంవత్సరాలుగా స్కూలుకి వస్తున్నట్లు ఆమె చదివిన జూనియర్ ఇంటర్ కాలేజీ అధికారులు తెలిపారు. తొమ్మిదవ తరగతిలోనే సుష్మా తమ కాలేజీలో చేరిందని వారన్నారు. అంత చిన్న వయస్సులో సుష్మా పదవతరగతి పరీక్షలు రాయడానికి బోర్డు అధికారుల నుంచి ప్రత్యేక అనుమతి తీసుకున్నట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా చిన్నారి సుష్మా మాట్లాడుతూ, ఈ విజయం తనది కాదని, తన తల్లిదండ్రులది, తనకు పాఠాలు చెప్పిన టీచర్లదంటూ వినయంగా సమాధానమిచ్చింది.

*

'సరసి' కత

వైశంపాయనుడి భార్య సుబ్బాయమ్మ గారు డాబా మీద అప్పడాలూ, వొడియాలూ ఎండబెట్టింది.

అయితే డాబా ఎక్కి ఆటలాడుతున్న కాలనీ పిల్లలు వాటిని ఎండనిచ్చేలా లేరు. క్రికెట్టూ,పెంకులాట అంటూ బంతులూ, రాళ్లూ విసిరి వొడియాల్ని పాడు చేసేస్తున్నారని సుబ్బాయమ్మగారు గోల పెట్టింది. స్కూళ్లకి సెలవు లిచ్చినందు వల్ల చుట్టుపక్కల అపార్టుమెంటుల్లో ఉండే పిల్లలు పొద్దున్నించి సాయంకాలం వరకూ డాబా మీద ఒకటే అల్లరి.

''వీళ్ల నెలాగైనా రాకుండా చెయ్యండీ'' అంది సుబ్బాయమ్మ గారు భర్తతో జాలిగా. తన మీద నమ్మకం వుంచి, అంత ఘనకార్యం అప్పగించినందుకు వైశంపాయనుడు ఆనందపడిపోయాడు. ''రావద్దని గట్టిగా తిడతారో ఏమో, బావుండదు. వాళ్ల పేరెంట్సుకి కోపాలొస్తాయి. మెల్లగా చెప్పండి'' మళ్లీ సుబ్బాయమ్మ

## మేధావి




గారే అంది భర్త తొందరపాటు తనం ఏం కొంప మీదకి తెస్తుందో నని భయపడి.

వైశంపాయనుడు ఆలోచించాడు. స్వతహాగా తను తెలివైన వాడినన్న నమ్మకం ధృఢంగా వున్న వ్యక్తి అతడు.

''ఒరేయ్ ఇలా రండ్రా'' అంటూ పిల్ల లందరినీ దగ్గరకు పిలిచి, ''రేపట్నుంచి పొద్దున్నే వచ్చెయ్యండి. ఆటలు ఆడుకున్నాక ఇంగ్లీషు గ్రామరు నేర్పుతా (తనకే రాదని తనకి తెలుసు). తర్వాత అందరి దగ్గరా ఎక్కాలు ఒప్పజెప్పుకుంటాను. రేపు పన్నెండో ఎక్కం నేర్చుకు రండి. ఎల్లుండి పదమూడో ఎక్కం. సరేనా?'' అన్నాడు.

అంతే! మర్నాటి నుంచి పిల్ల లెవరూ డాబా మీద కనబడ లేదు. మచ్చుకి ఒక్కడు కూడా ఆ ఛాయలకి రాలేదు. పిల్లల్ని గాని, వాళ్ల తల్లిదండ్రుల్ని గాని నొప్పించకుండా, వాళ్ల బాధ వదిలించిన మేధావి అయిన తన భర్తని సుబ్బాయమ్మగారు (జీవితంలో మొట్టమొదటి, ఆఖరి సారి) వేనోళ్ల కొనియాడింది.

*